
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 272 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 17 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 272 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 17 August 2024 PAGES : 8 PRICE : 5/-




# హస్తినలో బిజీబిజీ

## ఢిల్లీలో చంద్రబాబు రెండ్రోజుల పర్యటన

- కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ..
- పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై చర్చ
- రూ.12,500 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని కోరిన సీఎం చంద్రబాబు
- నేడు ప్రధాని మోదీ, నిర్మలా, అమిత్ షాలతో విడివిడిగా సమావేశాలు
- రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు, విభజన అంశాలు, తాజా పరిస్థితులపై కేంద్రం పెద్దలతో చర్చించనున్న సీఎం చంద్రబాబు

**ఢిల్లీ**

రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రాజెక్టు మొదటి దశకు అవసరమైన రూ.12,500 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తెలుగు కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎంపీలతో ఆయన విందు కార్యక్రమంలో పాల్గొంటారు. కేంద్ర ప్రభుత్వ హామీ మేరకు ఏపీకి రావాల్సిన నిధులపై వారితో - మిగతా3లో



## రెడ్‌బుక్ పేరెత్తితేనే వైసీపీ నేతల పంచెలు తడిసిపోతున్నాయి

- ఎక్సైజ్, మైనింగ్ శాఖల్లో ప్రాథమికంగా 50 వేల కోట్ల దోపిడీ జరిగింది
- ఆ రెండు శాఖల్లో దోపిడీపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నాం
- విచారణకు సహకరించకుండా అధికారులు పారిపోతున్నారు

**అమరావతి**

గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్, మైనింగ్ శాఖల్లో ప్రాథమికంగా 50 వేల కోట్ల దోపిడీ జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శుక్రవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. - మిగతా3లో



## ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం

- పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు.
- నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- శ్రావణ శుక్రవారం మంచి రోజు.. రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను
- విశాఖపట్నం జిల్లా అభివృద్ధి కూడా ఇలాగే అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తాను
- ఏకగ్రీవంగా ఎన్నికయ్యాక బొత్స ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**విశాఖపట్నం/అమరావతి**

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ (స్థానిక సంస్థల కోటా) స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ - మిగతా3లో

## ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం

- మన అంతరిక్షరంగ నిపుణులు దేశంకోసం ఎంతగానో తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారు
- పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వాతలపై ఈ ఉపగ్రహం పర్యవేక్షించడం సమాజానికి ఎంతో ప్రయోజనకరం
- అంతరిక్షం రంగంలో దేశానికి గర్వకారణమయ్యే విషయాలతో మన కీర్తిని ఎప్పటికప్పుడు ఇనుమడింపచేస్తున్నారు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి**

ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారం నాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ వాహక నౌక నింగిలోకి దూసుకుపోయి ఈవోఎస్-8 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిందన్నారు. మన అంతరిక్షరంగ నిపుణులు దేశంకోసం ఎంతగానో తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారన్నారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వాతలపై ఈ ఉపగ్రహం పర్యవేక్షించడం సమాజానికి ఎంతో ప్రయోగజనకరమన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు - మిగతా3లో




## ఆర్జీ కార్ ఆస్పత్రిలో బీజేపీ, సీపీఎం శ్రేణుల అరాచకం

- సీపీఎం కార్యకర్తలు డీవైఎఫ్ఐ జెండాలతో, బీజేపీ కార్యకర్తలు జాతీయ పతాకాలు చేబూని అరాచకానికి తెగబడ్డారు
- మణిపూర్ భగ్గుమన్నప్పుడు బీజేపీ, సీపీఎంలు ఎన్ని బృందాలను అక్కడికి పంపాయి
- హత్రాస్, ఉన్నావ్‌కు ఎన్ని బృందాలను ఈ పార్టీలు పంపాయి
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ



## ఏపీలో 10 మంది ఐపీఎస్‌ల బదిలీ

- జులై-13న ఒకేసారి 37 మందిని ఐపీఎస్‌లను వివిధ జిల్లాలకు, విభాగాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.
- నెల వ్యవధిలోనే ఇప్పుడు మరో 10 మంది అధికారులను బదిలీ చేసింది కూటమి సర్కార్.



## కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోపే హామీని నిలబెట్టుకున్నాం

- అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి ఫుల్ స్టాప్ పెట్టాం
- పేదవారిని ఎగతాళి చేసేలా వైకాపా ఎమ్మెల్యే మాట్లాడటం బాధాకరం
- మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం
- నులకపేట, మంగళగిరి పాతబస్టాండ్ వద్ద అన్న క్యాంటీన్లను ప్రారంభించిన మంత్రి లోకేష్
- సామాన్యులతో కలిసి టిఫిన్ చేసిన మంత్రి

**మంగళగిరి**

అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి ఫుల్ స్టాప్ పెట్టింది తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వం అని విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని నులకపేట, మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ లలో ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన మంత్రి నారా లోకేష్.. అన్న క్యాంటీన్ వెబ్ సైట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టోకెన్ జారీ ప్రక్రియ, విరాళాల కోసం రూపొందించిన వెబ్ సైట్ ను పరిశీలించారు. - మిగతా3లో

# వంద రోజుల్లోపే హామీని నిలబెట్టుకున్నాం

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోపే అన్న క్యాంటీన్ల హామీ నిలబెట్టుకున్నాంగతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. 2024 ఎన్నికల సమయంలో బాబు సూపర్-6 హామీలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన వంద రోజల్లోగానే అన్న క్యాంటీన్ల ఏర్పాటు హామీని నిలబెట్టుకున్నాం. 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. మిగతా వాటిని కూడా యుద్ధప్రాతిపదికన ప్రారంభిస్తాం. జగన్ రెడ్డి పాలనలో ఒకే ఒక్క సంతకంతో అన్న క్యాంటీన్లను మూసేశారు. దీనిపై కౌన్సిల్ లో నేను నిలదీయగా.. అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. కానీ దాని ఊసే లేదు. ప్రశ్నిస్తే ఖర్చు ఎక్కువ అవుతుందని చెప్పారు.

### ప్రతిపక్షంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 4 అన్న క్యాంటీన్ల నిర్వహణ

ప్రతిపక్షంలో ఉండగా మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం నారా లోకేష్ 4 అన్న క్యాంటీన్లను నిర్వహించారు. మంగళగిరి పట్టణం, తాడేపల్లిలోని నులకపేట, దుగ్గిరాలలోని రైలుపేట, రేవేంద్రపాడులో సొంత నిధులతో అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశారు. రూ.2కే మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు. వందలాది మంది పేద ప్రజల ఆకలి తీర్చారు. దీంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల కోసం 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సొంత నిధులతో తోపుడు బండ్లు, ప్రజల దాహార్తి తీర్చేందుకు జలధార వాటర్ ట్యాంకర్లు, వైద్యసేవలకు ఆరోగ్యరథాలు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, చేనేతలకు మగ్గాలు, స్వర్ణకారులకు పనిముట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, పాదచారులు సేదదీరేందుకు సిమెంటు బల్లలు అందజేశారు.

### సామాన్యులతో కలిసి టిఫిన్ చేసిన మంత్రి

మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ప్రారంభించిన అన్న క్యాంటీన్ లో సామాన్యులతో కలిసి మంత్రి నారా లోకేష్ టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా తనతో పాటు టిఫిన్ చేస్తున్న అజయ్ నగర్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు జోసఫ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎంత కూలీ వస్తుందని, గతంలో రాజధాని పనులు ఉన్నప్పుడు ఎలా ఉండేదని ఆరా తీశారు. ప్రస్తుతం తనకు రోజుకు రూ.700 కూలీ వస్తుందని, భార్యా పిల్లలు ఉన్నారని జోసఫ్ తెలిపాడు. మరో నెలరోజుల్లో అమరావతి పనులు ప్రారంభమవుతాయని, అప్పుడు ఖాళీ ఉండదని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.



### జగన్ రెడ్డి వృధా ఖర్చుతో పేదలకు మూడు పుటలా అన్నం లభించేది

జగన్ రెడ్డి మన పాస్ పుస్తకాలపైన, సర్వేరాళ్లపైన తన ఫోటోలు ముద్రించేందుకు రూ.700 కోట్లు ఖర్చు చేశారు. విశాఖ రుషికొండపై రూ.500 కోట్ల ఖర్చుతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించారు. సొంత పత్రిక సాక్షికి 50శాతం ఐ అండ్ పీఆర్ బడ్జెట్ రూ.400 కోట్లతో ప్రకటనలు ఇప్పించారు. 203 అన్న క్యాంటీన్ల నిర్వహణకు ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చువుతోంది. రుషికొండ ప్యాలెస్ కు పెట్టిన డబ్బులతో నిరుపేద కుటుంబాలకు రెండున్నర సంవత్సరాలు మూడు పూటలా భోజనం లభించేది. సాక్షికి ఇచ్చిన డబ్బులు ద్వారా రెండేళ్లు, సర్వే రాళ్ల ఖర్చు, పాస్ పుస్తకాల బదులు మూడేళ్లు అన్న క్యాంటీన్లు నడిపించవచ్చు. అన్న ఎన్టీఆర్ పేద ప్రజలే తమ దేవుళ్లని నినదించారు. నాడు, నేడు ఎప్పుడూ టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు నిరుపేద కుటుంబాల గురించే ఆలోచిస్తాయి. అందులో భాగంగనే మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం.

### వైకాపా ఎమ్మెల్యే పేదవారిని ఎగతాళి చేసేలా మాట్లాడటం బాధాకరం

అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై వైకాపా ఎమ్మెల్యే పేదవారిని ఎగతాళి చేసేలా మాట్లాడటం బాధాకరం. మీరు చేతగానివాళ్లు. నిరుపేద కుటుంబాలకు మూడు పూటలా భోజనం పెట్టలేని అసమర్థులు. నిరుపేద కుటుంబాలను అవమానించే హక్కు మీకు ఎవరిచ్చారు? దీనిపై ఫేక్ జగన్ ఎక్కడా స్పందించరు, ఖండించలేదు. ఏ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల గురించి ఆలోచిస్తోందో, ఎవరు పెత్తందార్ల గురించి ఆలోచిస్తున్నారో ప్రజలందరూ గమనించాలి.

### మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం

మంగళగిరి ప్రజలను నన్ను భారీ మెజార్టీతో ఆశీర్వదించారు. నాపై బాధ్యత చాలా పెరిగింది. ఎన్నికల ప్రచారంలో నేను మంగళగిరి ప్రజలకు అనేక హామీ ఇచ్చా. పద్ధతి ప్రకారం ఆ హామీలన్నీ నెరవేరుస్తాం. మొదటి మూడేళ్లలోనే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా. దశాబ్దాలుగా మంగళగిరి ప్రజలు ప్రభుత్వ, రైల్వే, కొండ, వాగు పోరంబోకు భూముల్లో నివసిస్తున్నారు. వారికి శాశ్వత భూహక్కులు కల్పించే ప్రక్రియ ప్రారంభించాం. చేనేత సోదరులకు జీఎస్టీ రద్దుపై కేంద్రంతో సంప్రదించడం జరిగింది. అవసరమైతే రాష్ట్రమే జీఎస్టీ చెల్లిస్తుందని హామీ ఇచ్చా. స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటు చేస్తాం. వారి అత్యాధునిక నైపుణ్యశిక్షణ అందిస్తాం. దీనిపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. త్వరలోనే దీనిని ప్రారంభిస్తాం. భూగర్భ డ్రైనేజీ, 24 గంటల తాగునీరు, అండర్ గ్రౌండ్ విద్యుత్ తీగలు ఏర్పాటు వంటి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం. ప్రతి హామీని తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వం, వ్యక్తిగతంగా నిలబెట్టుకుంటాం. మంగళగిరిలోని పానకాల ంలక్ష్మీ నరసింహ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తాం. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. త్వరలోనే ప్రణాళికలను ప్రజల ముందు పెడతాం.

### ప్రభుత్వాలు మారినా అన్న క్యాంటీన్లు ఆగకూడదు

తిరుమలలో మొట్టమొదటి సారిగా అన్న ఎన్టీఆర్ అన్నదానం ప్రక్రియను ప్రారంభించారు. దాతలు ఆనాడు రూ.3కోట్లు అందజేశారు. ఇప్పుడు దాదాపు రూ.1800 కోట్ల ఫిక్స్ డ్ డిపాజిట్లు అన్నదానం ట్రస్ట్ కు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా మూడు పుటలా భక్తులకు అన్నదానం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో శాశ్వతంగా అన్న క్యాంటీన్లు నడవాలనేది మా లక్ష్యం. ఇందుకోసం పారదర్శకంగా ట్రస్ట్ ఏర్పాటుచేస్తాం. దాతలు ముందుకు రావాలని ఇప్పటికే చంద్రబాబునాయుడు గారు పిలుపునిచ్చారు. పెనుమత్స శ్రీనివాసరాజు కోటి విరాళంతో పాటు వచ్చే ఐదేళ్లు కోటి రూపాయలు ఇవ్వనున్నారు. నా తల్లి భువనేశ్వరి గారు కూడా కోటి విరాళం ఇచ్చారు. అందరూ ముందుకు రావాలని పిలుపునిస్తున్నా. పవిత్ర బాధ్యత మనపై ఉంది. ఆకలిలేని ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కలిసికట్టుగా సాధిద్దాం. ప్రభుత్వాలు మారినా అన్న క్యాంటీన్లు ఆగకూడదు.

### ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను బలోపేతం చేస్తాం

ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 50శాతం అడ్మిషన్లు మాత్రమే ఉన్నాయి. అడ్మిషన్లు పెంచాల్సి బాధ్యత నాపై ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలను నిర్లక్ష్యం చేయడంతో 2 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఉపాధ్యాయులు బోధనపైనే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడేలా తీర్చిదిద్దుతాం. సెర్చ్ కమిటీ ఏర్పాటుచేసి త్వరలోనే యూనివర్సిటీల్లో శాశ్వత వీసీలను ఏర్పాటుచేస్తాం.

## ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం

-మొదటిపేజీ తరువాయి

మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అంతరిక్షం రంగంలో దేశానికి గర్వకారణమయ్యే విషయాలతో మన కీర్తిని ఎప్పటికప్పుడు ఇనుమడింపచేస్తున్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కాగా..ఎస్ఎస్ఎల్వీ డీ-3 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి సరిగ్గా ఈ ఉదయం 9.17 గంటలకు ఈవోఎస్-08 (%జుూా%-08) భూ పరిశీలన శాటిలైట్ని మోసుకొని రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్ఎస్ఎల్వీ-డీ3-ఈవోఎస్8 (%ూూాం-ఞ3-జుూా%8) మిషన్లో ఇది మూడవది, చివరి ప్రయోగం. దీంతో శాస్త్రవేత్తల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కి.మీ ఎత్తున శాటిలైట్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. శాటిలైట్లో మూడు పే లోడ్స్ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. భూ పరిశీలన, విపత్తు పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ, రక్షణ రంగానికి సంబంధించిన సేవల కోసం ఈ శాటిలైట్ను రూపొందించారు. ఏడాది కాలం సేవలు అందించేలా దీనిని రూపకల్పన చేశారు. ఎస్-ఎస్ఎల్వీ-డీ 3 ప్రయోగం విజయవంతమవడంపై ఇస్రో చీఫ్ సోమనాథ్ స్పందించారు. సంతా సవ్యంగా జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఎల్వీ-డీ3/ఈవోఎస్-08 (%ూూాం-ఞ3/జుూా%-08) చిన్న-లిఫ్ట్ లాంచ్ వెహికల్ అని, ఈ మిషన్లో మూడవ ప్రయోగమైన ఇది విజయవంతంగా పూర్తయిందని సోమనాథ్ వెల్లడించారు. అంచనాల్లో ఎలాంటి మార్పులు లేకుండా ప్రణాళిక ప్రకారం ఉపగ్రహాన్ని ఖచ్చితమైన కక్ష్యలో ప్రవేశపెట్టిందని ఆయన వివరించారు. "పూర్తిస్థాయిలో ట్రాకింగ్ చేసిన తర్వాత తుది కక్ష్య తెలుస్తుంది. అయితే ప్రస్తుత సంకేతాల ప్రకారం ప్రతిదీ ఖచ్చితంగా జరుగుతోంది. ఈవోఎస్-08 ఉపగ్రహంతో పాటు ఎస్ఆర్-08 ఉపగ్రహం కూడా కక్ష్యలోకి చేరుకుంది. ఎస్ఎస్ఎల్వీ-డీ3 బృందానికి, ప్రాజెక్ట్ బృందానికి నా అభినందనలు" సోమనాథ్ తెలిపారు.

## ఏపీలో 10 మంది ఐపీఎస్ల బదిలీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో 10 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. జులై-13న ఒకేసారి 37 మందిని ఐపీఎస్లను వివిధ జిల్లాలకు, విభాగాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. నెల వ్యధిలోనే ఇప్పుడు మరో 10 మంది అధికారులను బదిలీ చేసింది కూటమి సర్కార్. ఈ మేరకు శుక్రవారం రాత్రి అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. పాలనలో ప్రక్షాళన తీసుకురావడానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐఏఎస్, ఐపీఎస్ల బదిలీలు, ప్రమోషన్లు చేస్తున్నట్లు అర్థం చేసుకోవచ్చు.

**బదిలీలు ఇలా..**

**ఏపీలో 10 మంది ఐపీఎస్ల బదిలీలు**

గ్రేహౌండ్స్ కమాండర్గా సుమిత్ సునీల్ అనంతపురం ఎస్పీగా జగదీశ్ సత్య ఏసుబాబు డీజీపీ ఆఫీస్కి అటాచ్ 16వ బెటాలియన్ కమాండెంట్గా మురళికృష్ణ గుంతకల్లు రైల్వే ఎస్ఆర్పీగా రాహుల్ మీనా విజయవాడ డీసీపీగా మహేశ్వర్ రాజ్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్ చింతూరు ఏఎస్పీగా పంకజ్ కుమార్ మీనా గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్గా సునీల్ షరాన్ పార్వతీపురం ఎస్డీపీవోగా అంకిత మహవీర్ను చంద్రబాబు సర్కార్ బదిలీ చేయడం జరిగింది.

## హస్తినలో బిజిబిజీ..

-మొదటిపేజీ తరువాయి

చర్చించనున్నారు. అలాగే అమరావతి అభివృద్ధి సహా ఏపీకి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన నేడు (ఆగస్టు 17) కూడా కొనసాగనుంది. శనివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రధాని మోదీతో చంద్రబాబు సమావేశం కానున్నారు. అనంతరం, సాయంత్రం 6 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కలవనున్నారు. రాత్రి 7 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవుతారు. రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు, విభజన అంశాలు, తాజా పరిస్థితులపై కేంద్రం పెద్దలతో ఏపీ సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. పూసపాటి విజయరామ గజపతిరాజు(పీవీజీ రాజు) జీవిత చరిత్ర ఇంగ్లీష్ వెర్షన్ పుస్తకాన్ని చంద్రబాబుకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బహూకరించి స్వాగతం పలికారు. అనంతరం సీఎం కారులో కేంద్ర పెద్దలను కలిసేందుకు బయలుదేరారు.

అయితే ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. డిపార్ట్మెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ సెక్రటరీ దేబశ్రీ ముఖర్జీని కలిశారు. ఆయనతోపాటు రాష్ట్ర జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు సీఈ కె.నరసింహమూర్తి ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో మంత్రి నిమ్మల చర్చించారు.

## రెడ్బుక్ పేరెత్తితేనే వైసీపీ నేతల పంచెలు తడిసిపోతున్నాయి

-మొదటిపేజీ తరువాయి

ఆ రెండు శాఖల్లో దోపిడీపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నారు. విచారణకు సహకరించకుండా అధికారులు పారిపోతున్నారని చెప్పారు. తప్పు చేయనప్పుడు వీరికి భయమెందుకు? అని ప్రశ్నించారు. డిస్టలరీల ద్వారా నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. అధికారుల ద్వారా గనుల యజమానులను బెదిరించి స్వాధీనం చేసుకున్నారన్నారు. తవ్వే కొద్ది వీరి అవినీతి భాగోతాలు బయటపడుతున్నాయని అన్నారు. రెడ్ బుక్ పేరు ఎత్తితేనే వైసీపీ నేతలకు పంచెలు తడిసిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలలో నుంచి వచ్చిందే రెడ్ బుక్ అని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై మాజీ మంత్రి జోగి రమేష్ దాడి చేసి విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఆనాడు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా వ్యవహరించిన కొడాలి నాని, వంశీ, రోజాలు నేడు ఏమయ్యారని అడిగారు. వైసీపీ నేత దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లేందుకు ప్రయత్నిస్తే ఎయిర్ పోర్ట్ నుంచి వెనక్కి తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన భూ కబ్జాలు, దౌర్జన్యాలు తదితర అంశాలపై ప్రజా దర్బార్లో ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## దామచర్ల చక్రం తిప్పేశారు

ప్రకాశం జిల్లా ఒంగోలు రాజకీయం ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. 2019 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల వరకు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలులో చక్రం తిప్పితే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒంగోలు పాలిటిక్స్ మెత్తం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంటిచేతితో నడిపిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ని వైసీపీ సొంతం చెసుకుంది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వైసిపి కార్పొరేటర్లు పసుపు కండువ కప్పుకోవడానికి క్యూ కడుతున్నారుఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్లో మొత్తం 50 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ తరపున ఆరుగురు, జనసేన నుంచి ఒకరు గెలుపొందారు. ఇద్దరు స్వతంత్ర్య అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన 41 డివిజన్లలో వైసీపీ పాగా వేసింది.. అప్పట్లో స్వతంత్రంగా గెలిచిన ఇద్దరు కార్పొరేటర్లు వైసీపీలో చేరారు. దీంతో కార్పొరేషన్లో వైసీపీ బలం 43కి చేరింది. అయితే ఎన్నికలకు ముందే అయిదుగురు అధికారపక్షం కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఇక ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ వారు కూటమిలో చేరడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.మొత్తం 50 మంది కార్పొరేటర్లు ఉన్న కార్పొరేషన్లో ఇప్పుడు కూటమి బలం 12కు చేరింది ? మరో 14 మందిని చేర్చుకుంటే మేయర్ పదవి టీడీపీ వశం అవుతుంది. అయితే వైసీపీని కోలుకోకుండా దెబ్బ కొట్టాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పావులు కదుపుతూ వచ్చారు. కనీసం మరో 20 కార్పొరేటర్లను లాక్కుంటే కౌన్సిల్లో ఎదురుండదని దామచర్ల స్కెచ్ గీశారు.

# ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవం

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో బొత్సకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. దీంతో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే కాస్త ఎమ్మెల్సీ బొత్స అయ్యారు.! ధ్రువీకరణ పత్రం తీసుకున్నాక మీడియాతో మాట్లాడిన బొత్స ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

### పేరు పేరునా..!

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏకగ్రీవం కావడం చాలా సంతోషంగా ఉందని బొత్స చెప్పుకొచ్చారు. 'నాకు బీఫామ్ ఇచ్చిన మా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు. ఎన్నిక ఏకగ్రీవం కావడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. శ్రావణ శుక్రవారం మంచి రోజు.. రాష్ట్ర ప్రజలందరికీ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను. విశాఖపట్నం జిల్లా అభివృద్ధి కూడా ఇలాగే అందరి సహకారం తీసుకొని ముందుకు వెళ్తాను' అని బొత్స మీడియాకు వెల్లడించారు. కాగా.. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘోరాతి ఘోరంగా పరాజయం పాలైన తర్వాత జరిగిన తొలి ఎన్నిక ఇదే.. ఇందులో వైసీపీ గెలవడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి.

### ఏకగ్రీవం ఇలా..!

ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సమక్షంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి స్వతంత్ర్య అభ్యర్థి షేక్ షఫీ, వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ తరపున ఆయన ప్రతినిధులు హాజరయ్యారు. అన్ని పత్రాలు ఉండడంతో రెండు నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంది. స్వతంత్ర్య అభ్యర్థి షేక్ షఫీ తాను నామినేషన్ ఉపసంహరించుకున్నట్టు బుధవారమే పత్రాలు దాఖలు చేశారు. దీంతో వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఒక్కరే బరిలో ఉన్నట్టు అయ్యింది. అయినప్పటికీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాతే అధికారికంగా బొత్స సత్యనారాయణ ఎన్నికను ప్రకటించాల్సి ఉంది. దీంతో శుక్రవారం నాడు సాయంత్రం అధికారిక ప్రకటన వచ్చేసింది. కాగా.. ఎన్నిక ఏకగ్రీవం కావడంతో ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల తరువాత కోడ్ తొలగిపోనున్నది. ఈ విషయాన్ని రిటర్నింగ్ అధికారి మయూర్ అశోక్ వెల్లడించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కూటమి నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే.



# జగన్ కాన్ఫిడెన్స్ వెనుక...

**విశాఖపట్టణం :** జీవీఎంసీ స్టాడింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించింది. పదికి పది స్థానాల్నీ టీడీపీ అభ్యర్థులు గెలుచుకుని వైసీపీకి షాక్ ఇచ్చారు. అదే ఊపులో విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి చెక్ పెడుతుందని అందరు భావించారు. దాంతో అలెర్ట్ అయిన జగన్ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని క్యాంపు రాజకీయాలకు తెరలేపే పనిలో పడ్డారు. విశాఖ జిల్లా స్థానిక సంస్థల నేతలను తాడేపల్లి పిలిపించుకుని మీటింగులు పెట్టారు. వారిని బెంగళూరు క్యాంపుకు కూడా తరలించారు. తీరా సీన్ కట్ చేస్తే టీడీపీ హుందాగా ఎన్నికల బరి నుంచి తప్పుకుంది. దాంతో జగన్ ముఖంలో రిలాక్సేషన్ స్పష్టంగా కనిపిస్తోందంటున్నారు.గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీల ఎన్నికలో కూటమి విజయకేతనం ఎగురవేసింది. పదికి పది స్థానాలూ పొంది ఘన విజయం సాధించింది. ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి విశాఖలో మకాం వేసి పార్టీ వీడతారన్న కార్పొరేటర్లతో చర్చించినా, మిగిలిన వారితో క్యాంపు రాజకీయాలకు తెరలేపినా ఆ పార్టీకి ఓటమి తప్పలేదు. మూడేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠాన్ని వైసీపీ కైవసం చేసుకుంది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుతో జోరుమీదున్న ఉన్న కూటమి.. స్థాయీ సంఘ ఎన్నికలను మూడేళ్ల తర్వాత క్లీన్ స్వీప్ చేసి వైసీపీ షాక్ ఇచ్చింది.స్థాయీ సంఘ ఎన్నికల్లో పది స్థానాలకు వైసీపీ, టీడీపీ అభ్యర్థులు పోటీపడ్డారు. మొత్తం 96 మంది కార్పొరేటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఒక్కొక్కరికి పది ఓట్లు వేసే అవకాశం ఉండటంతో మొత్తం 960 ఓట్లు పోలయ్యాయి. కూటమి తరపున పోటీలో నిలిచిన పది మంది టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. అన్ని స్థానాలూ కూటమి వశమయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వైసీపీ కార్పొరేటర్లు 12 మంది టీడీపీ, జనసేనల్లో చేరిపోయారు. దాంతో ఈ ఎన్నికల నాటికి వైసీపీకి కౌన్సిల్లో 47 మంది కార్పొరేటర్లు మిగిలారు.అందులో నలుగురు కార్పొరేటర్లు వైసీపీ పెద్దలు నిర్వహించిన శిబిరానికి డుమ్మా కొట్టారు. వారి మద్దతుతో కూటమి బలం 53కు చేరింది. గెలిచిన టీడీపీ అభ్యర్థులకు పోలైన ఓట్లు చూస్తే వైసీపీ నుంచి భారీగా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు స్పష్టమైంది. ఒకటి నుంచి అత్యధికంగా 13 ఓట్ల వరకు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ అభ్యర్థులకు ఓటు వేయడం గమనార్హం. స్థాయీ సంఘ ఎన్నికల్లో విజయంతో విశాఖ కూటమి నాయకులు, ఎమ్మెల్సీ ఎన్నికపై గురిపెట్టారు.జీవీఎంసీ ఫలితాలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో రిపీట్ చేయాలని చూసిన కూటమి నేతల ఆశలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రేకులు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలవాలంటే పెద్ద కష్టం కాదు. అయితే హూందా రాజకీయాలు చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు ఫైనల్ డెసిషన్ తీసుకున్నారు. అప్పట్లో జరిగిన స్థానిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ అక్రమాలు, దౌర్జన్యాలతో టీడీపీ పోటీ చేయలేదు. అయితే అధికార మార్పిడి తర్వాత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కూటమి వైపు వస్తున్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఏఎంసి ఛైర్మన్‌గా యారవ




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 16)
కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా యారవ శ్రీనివాసులు పేరు దాదాపు ఖరారు అయ్యింది. అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం జీఓ కూడా విడుదల చేయనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం విశేష కృషి చేశారు. పామూరు మండలం కట్టకిందపల్లికి చెందిన యారవ శ్రీనివాసులు హైదరాబాద్‌లో బిల్డర్. టీడీపీలో చురుకైన పాత్ర పోషిస్తూ ఉన్నారు. పామూరు మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. యారవ శ్రీనివాసులు పార్టీ గెలుపు కోసం చేసిన సేవను గుర్తించి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సిఫారసు మేరకు ఏఎంసి ఛైర్మన్ గా నియమితులు కానున్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచి రోజు కావడంతో అనధికారికంగా జండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# అన్న క్యాంటీన్లు రద్దు చేసి జగన్ పేదల పొట్ట కొట్టారు

ఇచ్చిన హామీ ప్రకారం
అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5లకే పేదల ఆకలి తీర్చుతున్నాం
రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదన్నదే చంద్రబాబు నాయుడి తపన
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 16)
ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5 లకే పేద ల ఆకలి తీర్చుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా ఒంగోలులో అన్న క్యాంటీన్‌ను మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి ఎన్ విజయ్ కుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. అనంతరం పేదలకు ఆహారం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లు ప్రారంభించారు. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని రద్దు చేసి పేదల పొట్ట కొట్టారు. ఎన్డీఏ కూటమి మ్యానిఫెస్టోలో చెప్పిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. ఈ నెలలో మిగిలిన క్యాంటీన్లు కూడా ప్రారంభిస్తాం. శుక్రవారం ఒంగోలు నగరంలో నాలుగు, చీమకుర్తిలో ఒక క్యాంటీన్ ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించచకూడదన్నదే చంద్రబాబు నాయుడి తపన. భవన నిర్మాణ కార్మికులకు, రోజువారి కూలీలకు, వివిధ పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే వారికి ఈ అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. రూ.15 లకే మూడు పూటలా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. కానీ వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం అన్న క్యాంటీన్లో భోజనం చేసే పేదలను బిక్షగాళ్లతో పోల్చడం సిగ్గుచేటన్నారు. జగన్ లాగా మేం ప్రజలను మోసం చేయం, ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది. మాది ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని పేదలతోపాటు వివిధ పనుల నిమిత్తం పరిసర గ్రామాల నుంచి ఒంగోలుకు వచ్చే కూలీలకు ఉపయోగకరంగా ఉండేలా వీటిని నిర్వహిస్తున్నామని అన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వీటి నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసి యోగయ్య యాదవ్, (తరువాయి 4లో...)






# చంద్రబాబు దారిలో కందుల

- వైసీపీ నేతలకు టీడీపీలో చోటు లేదు
- ఏ ఒక్కరినీ పార్టీలో చేర్చుకోము
- పార్టీ కార్యకర్తలే ముఖ్యం
- వైసీపీ కౌన్సిలర్ల ప్రాంతాల్లో టీడీపి పార్టీని బలోపేతం చేయండి
- తెలుగుదేశం కార్యకర్తలను ఎవరిని వదులుకునే పరిస్థితి చేయను
- బూత్ కమిటీ సమావేశంలో
- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బ్యూరో, ప్రకాశం,ఆగస్టు 16)




ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దారే తన దారి అన్నట్లు పశ్చిమ ప్రాంతంలో మొండి వాడిగా పేరుతెచ్చుకున్న కందుల నారాయణరెడ్డి వ్యవహరిస్తూ కార్యకర్తల్లో తన బలాన్ని పెంచుకునే పనిలో నిమగ్నమయ్యారు. రెండు రోజుల క్రితం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లోని వైసీపీ ప్రజాప్రతినిధులంతా మూకుమ్మడిగా కట్టగట్టుకుని మరీ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే దీనిని ఆ పార్టీ శ్రేణులు, కౌన్సిలర్లు బయటకు చెప్పకపోయినా కొంత వ్యతిరేకిస్తున్నాయి. కానీ ప్రభుత్వం ఉండడంతో వారంతా మౌనంగా ఉండిపోయారు. గడిచిన ఐదేళ్ళలో ఎన్నో కష్టాలు పడి పార్టీ కోసం, ఎమ్మెల్యే దామచర్ల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కానీ ఆ ఇబ్బందులను వైసీపీ నేతలు పడకుండా దర్జాగా మరలా అధికారాన్ని అనుభవించేందుకు ఊసరవెల్లి రాజకీయాలకు నాంది పలికారు. అయితే అందుకు సదరు ఎమ్మెల్యే కూడా వారికి ఆహ్వానం పలికారు. ఇప్పుడు పార్టీ చాలా బలంగా ఉంది. అలాంటపుడు వారిని తీసుకోవడం ఎందుకనే ప్రశ్నలు తలెత్తాయి. మొత్తానికి వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ముందు వరకు వీరంతా ఎమ్మెల్యే దామచర్లను ఏకవచనంతో సంబోంధించడంతో పాటు అంతు తేలుస్తామని, ఒంగోలులో అభివృద్ధే చేయలేదని విమర్శలు మీడియా సమావేశాలు పెట్టి మరీ ఏకిపారేశారు. మరి ఆ మాటలు అన్ని ప్రస్తుతం మర్చిపోయినట్లుంది అనే చర్చ సాగుతోంది. మరో వైపు ఎమ్మెల్యే దాచర్ల జనార్ధన్‌ను కొంత మంది కోటరీ తప్పుదారి పట్టిస్తున్నారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. మరి రాబోయే రోజుల్లో రాజకీయాలు (తరువాయి 4లో...)

# విద్యుత్‌శాఖలో "నకిలీలు"

అనర్హులకు అందని షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు
విచారణ చేస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు
పూర్తి స్థాయి విచారణ జరిగితే మరిన్ని
నకిలీల భాగోతాలు బట్టబయలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 16)
వడ్డించే వాడు మనవాడైతే అన్న సామెతగా విద్యుత్‌శాఖలో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అనర్హులకు దక్కాయి. షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుకు అర్హత ఐటిఐ ఎలక్ట్రికల్ చదివి ఉండాలి. అయితే కనిగిరి నియోజకవర్గంలో పలు సబ్ స్టేషన్‌లలో ఐటిఐ ఎలక్ట్రికల్ చదవని వారికి కూడా పోస్టులు ఇచ్చి ఆ నాటి విద్యుత్ అధికారులు స్వామి భక్తిని చాటుకున్నారు. నికిలీ విద్యార్హతలతో షిఫ్ట్ ఆపరేటర్‌లుగా నియమితులయ్యారు. ఉద్యోగాల నియామకంలో పైరవీలు సహజం. అధికార పార్టీ ఎమ్మెల్యే చెప్పిన వారికే ఉద్యోగాలు ఇస్తుంటారు. కానీ కనిగిరి ఎమ్మెల్యేగా బుర్రా మధుసూదన్ యాదవ్ పని చేస్తున్న కాలంలో అర్హత లేని వారిని కూడా షిఫ్ట్ ఆపరేటర్‌లుగా నియమించారనే ఆరోపణలున్నాయి. అప్పటి ఎమ్మెల్యే బుర్రా సామాజికవర్గానికి చెందిన వారికి విద్యార్హతలతో పని లేకుండా షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇచ్చారనే విమర్శలున్నాయి. హనుమంతునిపాడు మండలం నందనవనం, గాయంవారిపల్లితో పాటు కనిగిరి పరిధిలోని సబ్ స్టేషన్‌లలో సుమారు 10 మంది వరకు అర్హత లేని వారు షిఫ్ట్ ఆపరేటర్‌లుగా ఉద్యోగాలు చేస్తున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం రావడంతో అర్హులైన నిరుద్యోగులు షిఫ్ట్ ఆపరేటర్‌ల నకిలీ సర్టిఫికేట్ల భాగోతాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర విద్యుత్ శాఖలో నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి పై విచారణ జరపాలని విద్యుత్ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. (తరువాయి 4లో...)



# నిరంతరం అన్న క్యాంటీన్లు కొనసాగిస్తాం

రూ.15లకే పేదలకి మూడు పూటలా నాణ్యమైన భోజనం అందిస్తాం
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్ట్ 16)
పేదవారికి అన్నం పెట్టి, వారి ఆకలి తీర్చే మహత్తర, అద్భుతమైన కార్యక్రమమే అన్న క్యాంటీన్ల పునః ప్రారంభమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అద్దంకి పట్టణం లోని ఎన్.ఎస్.పి కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. స్వయంగా టిఫిన్లు వడ్డించి అందరితో కలిసి అల్పాహారం చేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుపేదలకి రూ.15లకే మూడు పూటలా కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టేందుకు...రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను 2019 వరకు రాష్ట్రంలో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ.5లకే ప్రతీ పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటున్నాడన్నారు. భారతదేశంలో కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. భారతదేశంలోనే మంచి పేరు ఉన్న పథకం ఏదైనా ఉందంటే అది అన్నా క్యాంటీన్లేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని, ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నారన్నారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని, అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏదైతే మెనూ ఉందో, ఇప్పుడు కూడా అదే మెనూను కొనసాగిస్తు న్నామన్నారు. స్వచ్ఛంధ సంస్థ అయిన అక్షయపాత్ర వాళ్లకి ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తున్నామని, కానీ తమ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం (తరువాయి 4లో...)

# డిజిపిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 16)
రాష్ట్ర పోలీస్ బాస్ ద్వారకా తిరుమలరావును ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం



మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డిజిపి కార్యాలయానికి వెళ్ళి డిజిపిని కలిసి పలు అంశాలపై చర్చించారు. పోలీసు శాఖ పై ఆయనతో చర్చించారు.

# చంద్రబాబు దారిలో కందుల

ఎలా ఉంటాయో అందరం చూస్తాములే.... ఈ నేపథ్యంలోనే పశ్చిమ ప్రాంతంలో మొండి వాడిగా, పాదయాత్రికుడిగా పేరున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆ తప్పు చేయడానికి సిద్ధపడలేదు. గతంలో ఆయన ఇన్‌ఛార్జిగా ఉన్న సమయంలో వైసీపీ నేతలంతా ఆయన చుట్టూ తిరిగి 2019 ఎన్నికల సమయానికి వైసీపీలో చేరడంతో పాటు ఆయనను పలు సందర్భాల్లో ఎన్నో విమర్శలు చేశారు. వ్యక్తిగతంగా సైతం దూషణలు చేశారు. దీంతో 2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ నేతలెవ్వరినీ ఆయన దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయలేదు. తన కోసం కష్టపడ్డ కార్యకర్తలే తనకు ముఖ్యమని పలు సందర్భాల్లో చెప్పడంతో పాటు శుక్రవారం మార్కాపురం పట్టణంలోని ఆయన నివాసం వద్ద గల పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ కన్వీనర్ల సమావేశంలో వైసీపీ నేతలెవ్వరినీ టీడీపీలోకి తీసుకునేది లేదని స్పష్టం చేయడం ఇప్పుడు జిల్లా టీడీపీలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రస్తుతం మార్కాపురం మున్సిపాల్టీలో ఛైర్మన్ మార్పాలంటూ ఆ పార్టీలోనే లుకలుకలు సాగుతున్నాయి. ఎవరు ఎప్పుడు టీడీపీలో చేరి ఛైర్మన్ గిరి దక్కించుకుంటారో అనే చర్చ సాగుతున్న సమయంలో కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యలు ఆయన కార్యకర్తలకు ఎంతలా అండగా ఉంటారో స్పష్టం చేసింది. ఏది ఏమైనా కందుల నారాయణరెడ్డి నిర్ణయం పట్ల పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్‌శాఖలో "నకిలీలు"

దీంతో నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. ఒక్కో పోస్టుకు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అప్పటి ప్రజాప్రతినిధి కి కప్పం కట్టినట్లు తెలుస్తోంది. అప్పట్లో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుల అమ్మకాల పై పలు పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయి. విద్యార్హతలు ఉన్న వారికే షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు అమ్ముకున్నారని అనుకున్నారు. కానీ గిద్దలూరు ప్రాంతం నుండి దొంగ సర్టిఫికేట్లను తెచ్చుకుని ఉద్యోగాల్లో చేర్పించి దటీజ్ బుర్రా అని అనిపించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి కనిగిరి నియోజకవర్గంలో గత ఐదేళ్ళలో నియమితులైన షిఫ్ట్ ఆపరేటర్‌ల విద్యార్హతల సర్టిఫికేట్‌ల పై పూర్తి స్థాయి విచారణ జరపాలని ఐటిఐ నిరుద్యోగులు కోరుతున్నారు.

**నందనవనం షిఫ్ట్ ఆపరేటర్ పై విచారణ జరుపుతున్నాం**
**ఏడిఈ ఉమాకాంత్**

విద్యుత్‌శాఖలో నకిలీ విద్యార్హతలతో షిఫ్ట్ ఆపరేటర్‌లుగా పని చేస్తున్న వారి విషయమై కనిగిరి ఏడిఈ ఉమాకాంత్‌ని వెలుగు ప్రతినిధి ప్రశ్నించగా ఫిర్యాదులు అందిన మాట వాస్తవమేనన్నారు. హనుమంతునిపాడు మండలం నందనవనం సబ్ స్టేషన్‌లో పని చేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్‌ను సర్టిఫికేట్లను తీసుకురమ్మని ఆదేశించామన్నారు. కానీ అతను ఇంకా ఏ సర్టిఫికేట్లు తీసుకురాలేదన్నారు. అతను సర్టిఫికేట్ల పై విచారణ జరుపుతామన్నారు. పూర్తి స్థాయిలో షిఫ్ట్ ఆపేటర్‌ల విద్యార్హతల పై ఉన్నతాధికారులు విచారణ జరిపే అవకాశం ఉందన్నారు.

## ఏఎంసి ఛైర్మన్‌గా యారవ

ఛైర్మన్‌గా యారవ శ్రీనివాసులు, వైస్ ఛైర్మన్‌గా ఆర్యవైశ్యులకు అవకాశం కల్పిస్తున్నారు. ఏఎంసి సభ్యులుగా ఆరు మండలాలకు చెందిన అన్ని వర్గాలకు అవకాశం కల్పిస్తున్నట్లు టీడీపీ వర్గాలు



## తహశీల్ధార్‌కి శుభకాంక్షలు

### తెలిపిన గద్దల మునెయ్య

**(షణ్ముఖ వెలుగు, దక్కిలి, ఆగస్టు 16)**

మండల నూతన తహశీల్ధార్ గా బాధ్యతలు చేపట్టిన ఎం శ్రీనివాసులను ఎపి ప్రజాసంఘాలు ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య మర్యాదపూర్వకంగా కలిసి సెలవాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దల మునెయ్య మాట్లాడుతూ దక్కిలి మండలంలో దళిత గిరిజనుల భూ సమస్యలను



పరిష్కరించే విధంగా చొరవ చూపాలని తహశీల్ధార్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకుడు నన్నం మునెయ్య.ఎపి ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఈరి రవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరంతరం అన్న క్యాంటీన్లు కొనసాగిస్తాం

15 రూపాయలకే మూడు పూటలా అందిస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి కూడా కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కొందరు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అద్దంకి నేత కోనేటి అనీల్ లక్ష రూపాయలు, వెంకటాపురం గ్రామానికి చెందిన దాట్ల సోదరులు లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందన్నారు. వారికి అభినందనలు తెలిపారు. పేదలకు రూ.5లకే భోజనం అందించే నిమిత్తం పారిశ్రామికవేత్తలు, సాధారణ ప్రజలు, వృద్ధులు సైతం తరలి వచ్చి విరాళాలు ఇస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.







# అన్న క్యాంటీన్లు రద్దు చేసి జగన్ పేదల పొట్ట కొట్టారు













నగర పార్టీ అధ్యక్షులు కొరారి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, రాయపాటి అజయ్, గుర్రాల రాజ్ విమల్, బండారు మదన్, కొండలు, తమ్మిశెట్టి రమాదేవి, పెద్ది శెట్టి వరలక్ష్మి, కే. కుసుమకుమారి, ఉప్పలపాటి నాగేంద్రం, మునిసిపల్ కమిషనర్ ఎం జస్వంత్‌రావు, కార్పొరేటర్లు, టిడిపీ, జనసేన, బిజెపి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# షరీఫ్ అధైర్యపడొద్దు...నేనున్నా

### -42 డివిజన్ బీఎల్ఏ షరీఫ్‌ని పరామర్శించిన మంత్రి నారాయణ

### - ఆరోగ్య పరిస్థితిపై ఆరా

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్ట్ 16)**

నెల్లూరు నగరం 42వ డివిజన్‌కి చెందిన బీఎల్ఏ షరీఫ్...ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై సర్జరీ చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ...షరీఫ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. షరీఫ్ ఆరోగ్య ఎలా ఉంది ఏం అధైర్య పడొద్దు నేనున్నానంటూ మంత్రి నారాయణ ఆయనకి వారి కుటుంబ సభ్యులకి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం షరీఫ్‌కి రూ. ఒక లక్ష ఇవ్వమని ప్రకటించారు. షరీఫ్‌కి ఆరోగ్యపరంగా ఏం కావాలన్నా వెంటనే నారాయణ హాస్పిటల్‌లో చికిత్సలు అందించాలని ఆదేశించారు. మంత్రి వెంట...జిల్లా టీడీపీ అధ్యక్షుడు అజీజ్,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,నారాయణ విద్యా సంస్థల జీఎం విజయ్ భాస్కర్ రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## కెరీర్ చార్ట్ ఆవిష్కరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 16)**

10వ తరగతి, ఇంటర్మీడియట్ తరువాత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి, చదవాల్సిన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా సమగ్ర శిక్ష, రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా రూపొందించిన కెరీర్ చార్ట్‌ను శుక్రవారం ఉదయం కలెక్టరెట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ఈ కెరీర్ చార్ట్‌ను ప్రతి పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ప్రదర్శించడం జరుగుతుందని డిఈఓ, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ బి లక్ష్మీనారాయణ, ప్రెసిడెంట్ యం మురళీకృష్ణ, సెక్రటరీ ఎన్ సురేంద్ర బాబు, ట్రెజరర్ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 16)**

కనిగిరి మున్సిపాలిటీలో పారిశుధ్యం పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద పెద్ద ఎత్తున చెత్త, వ్యర్ధాలు పేరుకుపోవడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం అక్కడికి వెళ్లిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పారిశుధ్య సిబ్బంది చేత చెత్త, వ్యర్ధాలను శుభ్రంగా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, సంబంధిత సచివాలయాల శానిటరీ సెక్రటరీలు బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రజల నుంచి పారిశుధ్యం పట్ల ఫిర్యాదులు అందకుండా చూసుకోవాల్సిన బాధ్యత శానిటరీ సెక్రటరీలపై ఉందన్నారు. విధుల పట్ల అలసత్వం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, బేరి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా విధుల్లో చేరిన నరసింహులు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 16)**

రాష్ట్రవ్యాప్తంగా సాధారణ ఎన్నికల కారణంగా అధికారులకు బదిలీలు జరిగాయి. అందులో భాగంగా తర్లుపాడు మండలం ఎంపీడీవోగా పనిచేసిన నర్సింహులును పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలానికి బదిలీ కావడం జరిగింది. ఎన్నికల అనంతరం గతంలో పనిచేసిన చోటికి వచ్చి విధుల్లో మండల ఎంపీడీవోగా నరసింహులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బదిలీ అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటిండెంట్ చంద్రశేఖర్, ఇన్‌చార్జి ఎంపిడిఓగా విధులు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సూపరింటింటెడ్ బి.చంద్రశేఖర రావు, ఈవోఆర్‌డి బాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీలు అతనకు స్వాగతం పలికారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 16)

చదువుకున్న యువతకు మెరుగైన ఉపాధి మార్గాలను చూపే మెగా జాబ్ మేళాను సద్వినియోగపరుచుకోవాలని మాచర్ల నియోజక వర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మాచర్ల నెహ్రూ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఆదివారం అనగా ఈ నెల 18న పీడబ్ల్యూడీ కాలనీలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబోతున్న మెగా జాబ్ మేళాను నియోజకవర్గ పరిధిలోని పదో తరగతి నుంచి ఆపైన విద్యనుభ్యసించిన ప్రతి ఒక్క యువతీ, యువకులు పాల్గొని, ఉపాధి అవకాశా లను పొందాలని వివరించారు. పదో తరగతి ఫెయిల్ అయిన నిరుద్యోగ యువతకు సైతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 60 మల్టీ నేషనల్ కంపెనీలు, మరో 40కు పైగా పేరు ప్రఖ్యాతి గలిగిన కంపెనీలు యువతకు ఉపాధి అవకాశాలను అందించేందుకు ముందుకు వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కజ్జం సైదయ్య, ఏనుముల కేశవరెడ్డి, బాబుఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## తన కుమారుడు వివాహానికి ఎమ్మెల్యేను అహ్వానించిన యూసఫ్



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 16)

పుల్లలచెరువు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ యూసఫ్ కుమారుడు వివాహం ఆగస్ట్ 22వ తేదీన జరగనుండగా ఈ వివాహ రిసెప్షన్ 23వ తేదీ తన స్వగ్రామమైన పుల్లలచెరువులో ఏర్పాటు చేసినట్లు రిసెప్షన్‌కి వచ్చి వధువరులను ఆశీర్వదించాలని వివాహ పత్రికను ఇచ్చి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను ఆహ్వానించారు. ఆయనతోపాటు మల్లపాలెం ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు కొర్లకుంట జానకి రఘు, రిటైర్డు వీఆర్వో సుభాని ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి గణపతి పూజ, సామూహిక కుంకుమ పూజలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 16)

కనిగిరి శ్రీ సాయిబాబా దేవస్థానం నందు వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి గణపతి పూజ, సామూహిక కుంకుమ పూజలు, పంచామృత అభిషేకములు, శ్రీలక్ష్మి సహస్రనామార్చన, జరిగాయి. అనంతరం పేద పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. ఆలయ కమిటీ వారు పూజలో పాల్గొన్న మహిళలకు పసుపు కుంకుమలు, గాజులు, రవిక, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఏసి చెంచులు, విసి రామశాస్త్రి, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్ గా అవార్డు అందుకున్న కొంగలవీటి కేశవ్ కిషోర్ కుమార్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 16)

78వ స్వాతంత్ర వేడుకల్లో భాగంగా ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో హనుమంతునిపాడు మండల డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డిని ఉత్తమ అధికారిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గతంలో కిషోర్ కుమార్ ఆరుసార్లు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కేశవ్ కేశవ్ కుమార్‌రెడ్డిని, కలెక్టర్ తమీమ్ అన్సరియా, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు అభినందించారు.

# జల జీవన్ మిషన్ పథకం పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 16)

జిల్లాలో జలజీవన మిషన్ పథకం ద్వారా చేపట్టి పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షిస్తూ, జిల్లాలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా చేపట్టి, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రూ.654.67 కోట్లతో 2424 పనులు ప్రతిపాదించగా, 1721 పనులు మంజూరు కావడం జరిగిందని, ఇప్పటి వరకు 1304 పనులు పూర్తి అయ్యాయని, మరో 185 పనులు పురోగతిలో ఉన్నాయని, 232 పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పురోగతిలో వున్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకొని పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడకుండా ప్రతి హాబిటెషన్ వారీగా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా క్రమం తప్పకుండా వాటర్ టెస్టింగ్ చేసి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత ఎంపిడిఓలను సమన్వయం చేసుకుంటూ చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా మొదలు కాని పనులు మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ ఆలి, ఈఈలు, డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు



## పర్యావరణ సమతుల్యతతో దేశ భవిష్యత్ ఏకేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)

పర్యావరణ సమతుల్యతతోనే దేశ భవిష్యత్ ముడిపడి ఉందని, అందుకోసం పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు సైతం విరివిగా పాల్గొని దేశ భవిష్యత్‌ను కాపాడాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శుక్రవారం ఆంధ్ర కేసరి యూనివర్శిటీలోని ఆయన ఛాంబర్‌లో ప్రొఫెసర్ మూర్తి మాట్లాడారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీకి ఎన్.ఎస్.ఎస్.తరఫున ప్రస్తుతం 59 యూనిట్లు మంజూరు కాగా, అందుకు సంభంధించిన పత్రాలను ప్రొఫెసర్ మూర్తి ఏ.కే.యూ.ఎన్. ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్‌కు అందజేశారు. పర్యావరణ కాలుష్యమును నివారించి సమతుల్యత కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన డాక్టర్ హర్షకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ఎన్.ఎస్.ఎస్. యూనిట్లను నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి బదిలీ చేస్తూ రాష్ట్ర ఎన్.ఎస్. ఎస్.అధికారి కే.చంద్రమౌళి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. తొలి విడతలో మొత్తం 59 యూనిట్లు మంజూరయ్యాయని ఆయన చెప్పారు. రెండో విడతలో మరో 50 యూనిట్లు మంజూరు కావాల్సి ఉందని అన్నారు. ఎన్.ఎస్.ఎస్.ద్వారా సామాజిక చైతన్యం, గ్రామీణ అభివృద్ధి, మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, నిరక్షరాస్యత నిర్మూలన, వృద్ధుల సంక్షేమం స్వచ్ఛ భారత్, విద్యా విజ్ఞానాన్ని అందించడంలో అట్టడుగు వర్గాల ప్రజలతో మమేకమై వారిలో చైతన్యాన్ని నింపడం, వర్షపు నీటిని వడిసి పట్టి, ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించే విధంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని డాక్టర్ మండే, హర్ష ప్రీతం దేవ్ కుమార్ తెలిపారు.

## చుంచులూరులో స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం



(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, ఆగస్ట్ 16)

ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా చుంచులూరు గ్రామంలో రిమ్స్ హాస్పిటల్,కడప వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది.గ్రామానికి చెందిన యువత ఎంతో ఉత్సాహంగా, సామాజిక బాధ్యతతో రక్త దానం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రిమ్స్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నయం ప్రపంచంలో ఇంతవరకు ఎక్కడా కనుగొనబడలేదని, రక్తదానం ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడగలమని అన్నారు. గ్రామానికి చెందిన 46 మంది ఈ రోజు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## 18న ఆదోని అవోపా ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

### కరపత్రం విడుదల చేసిన అవోపా అధ్యక్షులు శ్రీనాథ్ గుప్తా



(షణ్ముఖ వెలుగు, ఆదోని, ఆగస్టు 16)

ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ఆధ్వర్యంలో, శాంతిరామ్ హాస్పిటల్, ఆరోగ్యశ్రీ, సౌజన్యంతో ఆగష్టు 18 వ తేదీ ఆదివారం ఆదోనిలోని , ఆర్యవైశ్య హాస్టల్ (అయ్యప్ప స్వామి గుడి వద్ద) ఎస్ కే డి కాలనీ, 3వ రోడ్డులో, కాకుబాళ్ నాగేష్ శిబిర దాతగా, డాక్టర్ల సలహా మేరకు అవసరమైన వారికి ఉచిత , కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు ఆదోని పట్టణ అవోపా అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. అవోపా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా మాట్లాడు కంటికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేసి, డాక్టర్ల సిఫారసు మేరకు ఉచిత కంటి ఆపరేషన్లు (ఆరోగ్యశ్రీ సహకారంతో)నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉచిత శిబిరం యొక్క కరపత్రం విడుదల చేసారు. కంటి పరీక్షలు ఆదోనిలో నిర్వహించిన అనంతరం ఆపరేషన్లు అవసరమైన వారికి డాక్టర్ల సలహా మేరకు నంద్యాల శాంతిరాం హాస్పిటల్లో ఉచిత ప్రయాణ సౌకర్యంతో చేయించడం జరుగుతుందన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో గతంలో కూడా వందల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడంతోపాటు సంతానం లేని వారికి ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని శిబిరం దాత కాకుబాల్ నగేష్ గారు గుర్తు చేశారు ఈ అవకాశాన్ని కంటి చూపు సరిగా లేనివారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఇంకా ఆవోపా అధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ రంజిత్, ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, గీత శ్రీదేవి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌చార్జి, ఆగస్టు 16)

చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఆలయ ఈవో కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో స్వయంభుగా వెలసి నిత్యం పూజలు అందుకుంటూ భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలు అందుకుంటున్న శ్రీశ్రీశ్రీ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం పూజకు మహిళలు ఆలయానికి పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతం పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా తోట కృష్ణ, గుమ్మడిపూడి వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండల సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా పిచ్చయ్య హత్య కేసులో బాధితులకు రిలీఫ్, ఎంప్లాయిమెంట్, పెన్షన్ మంజూరు చేయాలి

### ఎస్సీ,ఎస్టీ రిలీఫ్ ఫైళ్ళు తహసీల్దార్ ఆఫీస్ నుంచి రానంటున్నాయ్, కలెక్టరేట్ నుంచి కదలనంటున్నాయ్

### బాధితులపై బాధ్యత లేని బాపట్ల కలెక్టరేట్

### జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 16)

కర్లపాలెంలో ఫిబ్రవరి 8న హత్యకు గురైన ఎస్టీ యానాది కులస్తుడు చల్లా పిచ్చయ్య కుటుంబ సభ్యులకు రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగం, ఎస్సీ ఎస్టీ స్పెషల్ మంత్లీ పెన్షన్ మంజూరు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు బాపట్ల కలెక్టర్ జరుగు వెంకట మురళికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాగేంద్ర కలెక్టర్ ను కలిసి, ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ , పునరావాసం చర్యల గురించి చర్చించారు. కర్లపాలెం గ్రామానికి చెందిన ఎస్టీ యానాది కులస్తుడు పిచ్చయ్యను ఇతర కులాలకు చెందిన పఠాన్ కరిముల్లా ఖాన్ కర్రతో కొట్టి చంపారన్నారు. ఈ ఘటనపై కర్లపాలెం పోలీసులు క్రైమ్ నెంబర్ 50/2024 ఐపీసీ 302, ఎస్సీ ఎస్టీ యాక్టు 3(2)(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేశారని, కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారని, హత్య జరిగి ఆరు నెలలు పూర్తి అవుతున్న కూడా, హాథుడి కుటుంబ సభ్యులకు రిలీఫ్ పెన్షన్ ఎంప్లాయిమెంట్ మంజూరు చేయలేదన్నారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద కేసులు పెట్టిన బాధితులకు రిలీఫ్ మంజూరు కావడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని నాగేంద్ర కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లుల్ని చేసేందుకు అవసరమైన బాధితుల ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ను తహసిల్దార్ కార్యాలయం నుండి కలెక్టరేట్‌కు పంపడం లేదన్నారు. ఒకటి అర ఎక్కడ అన్న తహసిల్దార్లు పంపిన ఫైల్లు కలెక్టరేట్లో ముందుకు కదలడం లేదన్నారు. జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి ఎంత మొత్తం రిలీఫ్ అవసరమో సి సెక్షన్ సూపర్నెంట్ వద్ద అంచనా లేదన్నారు. జిల్లాలోని కేసులను బట్టి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు ఇంతవరకు ప్రతిపాదనలు పంపలేదన్నారు. మంత్లీ పెన్షన్లకు కూడా బిల్లులు చెల్లించడం లేదన్నారు. బత్తినేని నాని, బత్తినేని మణికంఠ ఎస్సీ, ఎస్టీ మంత్లీ పెన్షన్ ప్రతిపాదనలు కలెక్టరేట్కు వచ్చినా రాలేదని సమాధానం చెబుతున్నారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ ఎస్టీ కులాల బాధితుల పట్ల కలెక్టరేట్ అధికారులు తమ ఉద్యోగ బాధ్యతని విస్మరించారన్నారు. ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసుల్లో పెండింగ్ బిల్స్ గురించి సమీక్ష చేయాలని, కేసువారీగా ఎంత మొత్తం నిధులు అవసరం అవుతాయో అంచనాలు రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిధులు తెప్పించాలని నాగేంద్ర జిల్లా కలెక్టర్ ను కోరారు. తాసిల్దార్ కార్యాలయాల నుండి రిపోర్టు రాని కేసులకు సంబంధించి తహసీల్దారుల నిర్లక్ష్యంపై శాఖా పరమైన చర్యలకు ఆదేశించాలని నాగేంద్ర జిల్లా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, రావినూతల జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హర్షిణిలో ఘనంగా ముగిసిన క్రీడా సంబరాలు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో గత నాలుగు రోజులుగా క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆగస్టు 15న గురువారం కళాశాలలో విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొని విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్ పోటీలు నిర్వహించారు, విద్యార్థినులకు టగ్ ఆఫ్ వార్, కోకో, టేన్ని కాయిట్, మ్యూజికల్ చైర్స్, చెస్, స్కిప్పింగ్‌లలో పోటీలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దామచర్ల మాట్లాడుతూ జిల్లా విద్యారంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించి మన జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో ప్రతి సంవత్సరం నిలబెడుతూ ర్యాంకులు సాధిస్తున్న శ్రీహర్షిణి విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా ఉన్నతంగా రాణించాలని చెప్పారు,

ఈ సందర్భంగా క్రికెట్ ఫైనల్‌లో 32 బంతులలో 107 పరుగులు చేసిన విద్యార్థికి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతిగా శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ప్రత్యేకంగా రూ.10,116 ఎంపీ మాగుంట చేతుల మీదుగా అందించడం జరిగింది, ఈ సందర్భంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు భవిష్యత్తుకు అవసరమైన స్కిల్స్ కూడా పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ నారాయణ, రమేష్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులతో మాట పాటలతో ప్రత్యేక దేశభక్తి గీతాలతో అలరించారు.

## మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన దోషులను శిక్షించాలి

### జూనియర్ డాక్టర్లు డిమాండ్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లాలో ఈనెల 17 ఉదయం 6 గం నుండి 18వ తేదీ ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు బంద్ చేస్తున్నట్లు ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ శ్రావణి తెలిపారు. స్థానిక ఐఎంఏ హాలులో శుక్రవారం అత్యవసర సమావేశం జరిగింది. ఐఎంఏ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకోవటంతో ప్రజలు సహకరించాలని కోరారు. హత్యకు గురైన కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఆ శిక్షలను చూసే వైద్యవృత్తిపై వైద్యులపై జరుతున్న దాష్టికాలు ఆగాలని, రౌడీ మూకలు భయపడే విధం పటిష్టమైన చట్టాలు రుపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే తమ నిరసనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రజలు అర్థం చేసుకొని డాక్టర్లకు న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో డాక్టర్ శ్రీదేవి, రాష్ట్రనాయకులు డాక్టర్ రావిపాటి జయశేఖర్, డాక్టర్ మన్నే వీరయ్య చౌదరి, డాక్టర్ జాలాది మణిబాబు పాల్గొన్నారు.

## రివర్‌ఫ్రంట్‌తో సింహపురీయులకు ఆహ్లాదం

- ఓ ప్రణాళికబద్ధంగా నెల్లూరు నగరాభివృద్ధికి చర్యలు
- నగరంలోని పలు ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీలించిన రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం
- తిక్కన పార్కు, పినాకిని పార్కు, పెన్నా బ్యారేజీ - ప్రస్తుత తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- రంగనాయకులపేట నుంచి పొట్టేపాళెం రోడ్డు వరకు రివర్‌ఫ్రంట్ ద్వారా సుందరీకరణకు ఏర్పాట్లు
- పార్కుల్లో వస్తువులు తుప్పుపట్టడం, పర్యవేక్షణ లేమిపై ఆగ్రహం
- స్థానిక వద్ద సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి నారాయణ ఆదేశం
- రివర్‌ఫ్రంట్ ద్వారా నగర సుందరీకరణ పై వివరించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 16)

రివర్‌ఫ్రంట్ ద్వారా నదీ పరివాహక ప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేసి సింహపురి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించడమే లక్ష్యంగా మంత్రి నారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని పెన్నా బ్యారేజ్, తిక్కన పార్కు, పినాకిని పార్కు, తదితర ప్రాంతాలను రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. తిక్కనపార్కు, పినాకిని పార్కు పరిసరాలను క్షేత్రస్థాయిలో మంత్రులు తనిఖీ చేశారు. వ్యాయామ వస్తువులను పరిశీలించారు. పార్కుల్లో వస్తువులు తుప్పు పట్టి ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. సమీపంలోని ఫుట్‌బాల్ కోర్టును పరిశీలించి అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. పెన్నా బ్యారేజీ వద్దకు చేరుకుని అక్కడ కూడా పరిశీలించారు. నదీలో పేరుకు పోయిన గుర్రపుడెక్క, నాచు, తదితరాలను క్లీనింగ్ చేయడంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి వారు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేదిశగా అధికారులను పురమాయించారు. మంత్రి నారాయణ ట్యాబ్ ద్వారా రివర్‌ఫ్రంట్ అభివృద్ధిపై విశదీకరించారు. నదీపరివాహక ప్రాంతాలు అభివృద్ధి చెందితే జరిగే ప్రయోజనాలపై మంత్రి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఓ ప్రణాళికబద్ధంగా నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారన్నారు. గతంలో కొంత మేరకు పనులు చేపట్టామని కానీ బ్యారేజి నిర్మాణం వల్ల అంతరాయం కలిగిందని తెలిపారు. నెల్లూరు బ్యారేజి నుంచి పాతమున్సిపల్ ఆఫీస్ వెనుక ఉన్న పొట్టేపాళెం రోడ్డు వరకు రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రోడ్డు సైడ్‌లో పార్కులు, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేస్తే సింహపురి ప్రజలు సాయం సమయంలో కొంతసేపు సేదతీరేందుకు అనువుగా ఉంటుందని మంత్రి ఆలోచన అని తెలిపారు. త్వరలోనే అన్నీ శాఖల అధికారులతో మాట్లాడడంతో పాటు సీఆర్‌డీఏ కూడా మంత్రి నారాయణ పరిధిలో ఉంది కాబట్టి గతంలో కృష్ణ, గోదావరి ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన అనుభవంతో ప్రస్తుతం నెల్లూరు పెన్నానదీ పరివాహక ప్రాంతాన్ని డెవలప్‌మెంట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. నెల్లూరు బ్యారేజీ నుంచి పుత్తాఎస్టేట్ వరకు దాదాపు ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పార్కుల్లో నూతన వస్తువులను ఏర్పాటు చేయడంతో పాటు సమీపంలోని ఫుట్‌బాల్ కోర్టును సైతం డెవలప్‌మెంట్ చేస్తామన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం తెలిపారు. కార్యక్రమంలో నగర కమిషనర్ సూర్యతేజ, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## మూతి జబ్బుల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి

- నట్టల నివారణ మందులు సరఫరా చేయాలి
- ఏపీ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం
- జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 16)



మూతి జబ్బుల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, నట్టల నివారణ మందులు సరఫరా చేయాలని ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ప్రకాశం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక మార్కాపురంలోని రెడ్డి మహిళా జూనియర్ కాలేజీ ఆవరణలో బొమ్మన బోయిన శివయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వర్షాలు సీజన్ ప్రారంభమైనందున గొర్రెలకు మూతి జబ్బులు వచ్చి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. ఉదాహరణకు యిడుపూరు నక్క గాలయ్య అనే రైతు మూడు గొర్రెలు ఈ మధ్యకాలంలో చనిపోవడం జరిగిందని చెప్పారు. దీని నివారణ కోసం పశు వైద్యశాలల్లో ప్రాథమిక మందులు కూడా అందుబాటులో ఉండడం లేదని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాప్‌ల్లో లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేయాల్సిన దుస్థితి వస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీని నివారణకు నిధులు కేటాయించి పశువైద్యశాలలో మందులు సరఫరా చేసి జీవాలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల మందులు ఇవ్వాల్సి ఉండగా ఏడాది నుంచి గొర్రెలకు నివారణ మందులు ఇవ్వడం లేదన్నారు. నట్టల నివారణ మందులు సరఫరా చేయాలని కోరారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు లేక గొర్రెలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని ఎన్ఆర్జిఎస్ పథకం ద్వారా తొట్లు కట్టించి టాంకర్స్ ద్వారా నీళ్లు నింపాలని తద్వారా నీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. అలాగే గొర్రెలకు షెడ్లు పథకంలో యూనిట్ల సంఖ్యను పెంచాలని, 90 శాతం సబ్సిడీతో షెడ్లు ఇవ్వాలని జిల్లా కమిటీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు గుమ్మ బాలనాగయ్య, జిల్లాకమిటీ సభ్యులు కొండరాజు జయరాం, నక్క గంగరాజు, బొడ్డు రామరాజు, కండే బాలకృష్ణ, కె పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లు రూ.15లకే మూడు పూటలా నాణ్యమైన భోజనం

### మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 16)



రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు కూడా అన్నం లేకుండా పస్తులు ఉండకూడదని, వారి ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంబిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. శుక్రవారం ఉదయం నెల్లూరులోని చేపల మార్కెట్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ సూర్యతేజతో కలిసి మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేదలకి స్వయంగా మంత్రి నారాయణ టిఫిన్ వడ్డించి...ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. నారాయణ సార్ చాలా బాగుంది సార్...అని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ నేతలు, నిరుపేదలతో కలిసి ఆయన అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మధ్యాహ్నం సీఎం నారా చంద్రబాబునాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారన్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లను మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు సీఎం ఆదేశాల మేరకు ప్రారంభించినట్లు చెప్పారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వంలో 203 క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 183 క్యాంటీన్లు అప్పుడే ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ. 5లకే ప్రతీ పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటున్నాడన్నారు. భారతదేశంలో కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మటన్, చేపలు, కూరగాయల మార్కెట్లకు అధికంగా నిరుపేదలు ఉదయమే వచ్చేస్తారన్న ఉద్దేశంతో...వారందరూ రూ. 5లకే కడుపు నిండా భోజనం తినాలనే టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తీసుకువచ్చిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని, ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని... అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మిగిలినవి సెప్టెంబర్ నెల ఆఖరిలోగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా రూరల్ నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిన్ననే సీఎం చెప్పారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం కొందరు దాతలు ముందుకు వస్తున్నారన్నారు. అందులో శ్రీనివాసరావు అనే దాత...రూ. కోటి రూపాయలు ఇచ్చారన్నారు. అలాగే ముఖ్యమంత్రి సతీమణి కూడా కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నిన్న గుడివాడలో అన్న క్యాంటీన్ దగ్గర మరో రూ. 58 లక్షలు విరాళాలను దాతలు అందచేశారన్నారు. ఈ విధంగా కార్పస్ ఫండ్ డెవలప్ చేసి...అన్న క్యాంటీన్లను పర్మినెంట్‌గా ఉంచాలని సీఎం చెప్పారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏద్కైతే మెనూ ఉందో...ఇప్పుడు కూడా అదే మెనూను కంటీన్యూ చేస్తున్నామన్నారు. అదే ధరలు...ఏం పెంచడం లేదన్నారు. స్వచ్ఛంధ సంస్థ అయిన అక్షయపాత్ర వాళ్లకి అన్న క్యాంటీన్ల బాధ్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తూ రూ. 15కే పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం మూడు పూటలా అందిస్తున్నామన్నారు. మిగతా రూ. 75లు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నుడా మాజీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు చేస్తే చర్యలు

### జరుగుమల్లి ఇసుక మాఫియాకు సీఐ హాజరత్తయ్య హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 16)






ఇసుక రీచ్‌లకు అనుమతి లేక పోయినా విచ్చల విడిగా ఇసుక మాఫియా చేస్తున్న తవ్వకాలు, తరలింపులకు పాల్పడి ఉచిత ఇసుక విధానానికి భిన్నంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య హెచ్చరించారు. శుక్రవారం ఆయన జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జరుగుమల్లి పోలీస్ స్టేషన్ లో ఇసుక మాఫియా ముఠా కి సంబంధించిన విషయాలపై ఎస్ఐ వెంకటేశ్వరరావుని సమీక్షించారు. ఇసుక అక్రమ రవాణా, చెలామణి, తరలింపు పై నమోదయిన కేసులు, పోలీస్‌లు వేసిన ఫైన్‌లు, నియంత్రణ శాఖలు పెట్టిన కేసులు ఇతర వివరాల పై సమీక్షించి రికార్డు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ హాజరత్తయ్య జరుగుమల్లి పరిధిలో పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుకను తరలిస్తున్న ఇసుక మాఫియా, ఇసుక తరలించే వారిని సమావేశ పరిచి పోలీస్ పద్ధతి లో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి గండి కొట్టినా, నిబంధనలకు భిన్నంగా ఇసుక అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికంగా ఇసుక మాఫియా తమకు ఉన్న అవకాశాలను ఉపయోగించుకుని ఇష్టా రీతిలో ఇసుక తరలింపు, తవ్వకాలు విచ్చల విడిగా చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు ఫిర్యాదుల నేపథ్యం లో జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన ఇసుక మాఫియాని సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వ, జిల్లా యంత్రాంగం, పోలీస్, దృష్టి జరుగుమల్లి పై ఉందని ఎక్కడన్నా పోలీస్ హెచ్చరికలకు భిన్నంగా ఇసుక తరలిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ మెంట్ అయిన ప్రస్తుత ఎస్ఐ వెంకటేశ్వరరావు, ఇసుక మాఫియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడమే సీఎం లక్ష్యం

**గత వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఎందుకు మూసేసిందో అర్థం కావట్లేదు**
**మన ప్రభుత్వ హయాంలో రీ ఓపెన్ చేయడం గొప్ప విషయం**
**సీఎం చంద్రబాబు గారిని పది సార్లు కాదు వెయ్యి సార్లు గుర్తుకు తెచ్చుకోవాలి**
**శుచి, శుభ్రతతో కూడిన భోజనం అందిస్తున్నారు**
**ఇలాంటి గొప్ప కార్యక్రమంలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది**
**నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**
**నెల్లూరు సిటీ పరిధిలోని కొత్తహాలు సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపీ**
**పేదలకు స్వయంగా టిఫిన్లు వడ్డించి, వారితో కలసి టిఫిన్ చేసిన ఎంపీ**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 16)**
నిరుపేదల కడుపు నింపేలా నారా చంద్రబాబు నాయుడుగారు తీసుకువచ్చిన అన్నా క్యాంటీన్లు ఆయన గొప్ప ఆలోచనలకు నిదర్శనమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు అన్నారు. గత ప్రభుత్వం ఇంత మంచి కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేసిందో అర్థం కావడం లేదన్నారు. నెల్లూరు సిటీ పరిధిలోని కొత్త హాలు సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను జేసీ కార్తిక్ గారితో కలిసి ఎంపీ గారు ప్రారంభించారు. ముందుగా క్యాంటీన్ వద్దకు చేరుకున్న ఎంపీగారిని స్థానిక నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అనంతరం క్యాంటీన్లోకి చేరుకున్న ఎంపీగారు, జేసీ కార్తిక్ వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో పేదలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వయంగా టిఫిన్ వడ్డించారు. అనంతరం జేసీ కార్తిక్, టీడీపీ నేతలు, నిరుపేదలతో కలిసి ఆయన కూడా టిఫిన్ చేశారు. శుక్రవారం అన్నా క్యాంటీన్ కు వచ్చే వారి ఖర్చును ఎంపీ భరించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లు ప్రారంభం కావడం గొప్ప విషయమన్నారు. పేదలు కడుపు నిండా అన్నం పెట్టడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు గారు అన్నా క్యాంటీన్లకు రూపకల్పన చేశారన్నారు. అయితే గత ప్రభుత్వం వీటిని మూసి వేసి పేదల కడుపు కొట్టిందని చెప్పారు. ప్రస్తుతం అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభం కావడం సీఎం గొప్ప ఆలోచనలకు నిదర్శనమన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వాములను చేసిన మంత్రి నారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబుని వెయ్యి సార్లు తలుచుకున్నా తక్కువేనని కొనియాడారు. కేవలం రూ. 5లకే పేదలు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటారని చెప్పారు. ముఖ్యంగా కొత్త హాలు ప్రాంతంలో అధికంగా హాస్పిటల్స్ ఉన్నాయని, వాటిని వచ్చే వేలాదిమందికి అన్నా క్యాంటీన్ల ద్వారా కడుపు నిండుతుందన్నారు. ఇక్కడ ఇచ్చే క్వాలిటీ ఫుడ్ బయట హోటళ్లలో దాదాపు రూ.150లు పడుతుందన్నారు. అలాంటి భోజనాన్ని కేవలం 5 రూపాయలకే అందిస్తున్నారని చెప్పారు. పేదల కడుపు నింపడం అనే ఎన్టీఆర్ ఆశయాల నుంచి అన్నా క్యాంటీన్లు రూపుదిద్దుకున్నాయన్నారు. 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని కూడా ఎన్టీఆర్ తీసుకువచ్చారన్నారు. ఆ ఆశయాలను నారా చంద్రబాబు నాయుడు ఆచరణలో పెట్టారని చెప్పారు. ఇక ఇంత శుచి, శుభ్రత గల ఆహారాన్ని సరఫరా చేస్తున్న హరేకృష్ణ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా విలువైనవని గుర్తు చేశారు. అన్నా క్యాంటీన్ల సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.

## తెలుగుదేశం పార్టీలో వైసీపీ వాళ్లను ఎవరిని చేర్చుకోం

**మా పార్టీ కార్యకర్తలే మాకు ముఖ్యం**
**తెలుగుదేశం కార్యకర్తలను ఎవరిని వదులుకోను**
**బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 16)**
తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ వాళ్లను ఎవరిని తీసుకునే ఉద్దేశమే లేదని, వైకాపా కౌన్సిలర్లు ఉన్నచోట తెదేపా పార్టీని అభివృద్ధి చేయడానికి పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందులు నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురంలో శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణ అధ్యక్షతన పట్టణ బూత్ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. అలాగే వైసీపీ కౌన్సిలర్లను టీడీపీలో చేర్పించుకోబోమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యే దిశగా వార్డుల్లో ప్రతి నాయకుడు పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వార్డుల్లోని నాయకుడు సర్పంచ్ తో సమానమని తెలిపారు. వైకాపా కౌన్సిలర్లకు పార్టీలోకి తీసుకొచ్చే విషయంలో ఎవరు హామీలు ఇవ్వద్దని, ప్రతి వార్డులో పార్టీ కార్యకర్తగా కష్టపడి పని చేయాలన్నారు. వైసిపి కౌన్సిలర్లు, నాయకులు టిడిపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్న చేర్చుకునేందుకు తమ పార్టీ సిద్ధంగా లేదని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే ఆయా ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పార్టీ కోసం విస్తృతంగా పనిచేయాలని కందుల నారాయణరెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, సత్యనారాయణ, కొప్పరపు శ్రీనివాసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు అసెంబ్లీ పర్యటనకు వచ్చిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ శివారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 16)**
గిద్దలూరు పట్టణానికి చెందిన వైసిపి నేతలు గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వారి పై గురువారం సాయంత్రం గిద్దలూరు రైల్వే స్టేషన్ ఎదురుగా కొందరు భౌతిక దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన నాయకులు పీరయ్యా గౌడ్, బందన బోయిన రాజ శేఖర్, షేక్ మస్తాన్ వలీలను కలసి పరామర్శించారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ భరోసాగా ఉంటుందని, ఇటువంటి దాడులను పార్టీ సహించదని, వారికి భరోసా ఇవ్వడం జరిగింది. పార్టీ నాయకులను కలసి పార్టీ చేరికలను ఆహ్వానిస్తున్నామని నాయకులకు సూచించారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, రాష్ట్ర కిసాన్ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్సీ కార్యవర్గ సభ్యులు మట్టే మల్ల పుల్లయ్య, జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి బాధుల్లా, ఓబీసీ కార్య వర్గ సభ్యులు వీర చక్రము, రాచర్ల మండలం అధ్యక్షులు మెనగా రాజగోపాల్ రెడ్డి, నాగేంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు ఏంవి రమణ పాలుగుళ్ల అనసూయమ్మ, సీనియర్ నాయ కులు కె.చంద్ర మోహన్, అంజి నాయక్, నాగేంద్ర నాయక్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న డిప్యూటి రేంజ్ ఆఫీసర్ డి వంశీకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 16)**
మండలం దిగువమెట్ట సెక్షన్ అటవీశాఖ అధికారి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి.వంశీకృష్ణ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ఆగస్టు 15వ తేదీన ఒంగోలులో నిర్వహించిన 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి చేతులు మీదుగా డిప్యూటి రేంజ్ ఆఫీసర్ డి.వంశీకృష్ణ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించినందుకు గాను డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి.వంశీకృష్ణకు ఈ ప్రశంసా పత్రం లభించిందని ఉన్నతాధికారులు వెల్లడించారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ డి.వంశీకృష్ణను పలువురు అభినందిస్తున్నారు. అలానే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించిన ప్రదర్శన విభాగాలలో గిద్దలూరు అటవీశాఖ అధికారులు నిర్వహించిన అటవీ సంపద ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. దీంతో జిల్లాలో ఉత్తమ అవార్డు పొందిన రెండవ ప్రదర్శనగా జాబితాలో నిలిచిందని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# త్వరలోనే నెల్లూరులో వేస్ట్ టూ ఎనర్జి ప్లాంట్ ఏర్పాటు

**నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో**
**శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాలతో సమీక్ష**
**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్ట్ 16)**
నెల్లూరులో త్వరలోనే వేస్ట్ టూ ఎన్జరీ ప్లాంట్‌ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నగరాభివృద్ధికి నగర పాలక సంస్థలోని అన్ని విభాగాలు సమన్వయంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజ నిర్వహణలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగా లతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంతో జరిగిన సమీక్షలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్న విధానాన్ని పవర్ పాయింట్ ద్వారా మంత్రికి వివరించారు. పారిశుధ్య విభాగంలోని అధికారులు, సిబ్బంది విధి,విధానాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శానిటేషన్ లిక్విడ్ వేస్ట్...శాలీడ్ వేస్ట్..టౌన్ ప్లానింగ్‌పై రివ్యూ మీటింగ్ జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ రివ్యూలో డాగ్స్, మంకీస్, పిక్స్, క్యాటీల్స్ వీటిపైన కూడా రివ్యూ చేశామన్నారు. కుక్కలకి వ్యాక్సినేషన్ చేస్తున్నారని...అన్నింటికి చేయడానికి సుమారు సంవత్సరం పడుతుందని కమిషనర్ తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వీటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించామన్నారు. రోజుకి పది కాకుండా...వాటి సంఖ్య పెంచి త్వరితగతి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూర్యతేజకి చెప్పడం జరిగిందన్నారు. అదే విధంగా నగరంలో పలు ప్రాంతాల్లో పశువులు రోడ్లపై ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. గోశాలలో సుమారు వంద పశువులు పెట్టుకునేందుకు వెసులుబాటు ఉందన్నారు. అయితే సిటీలో 500 పశువుల్ని పంపించాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో వాటిని అక్కడ పెడితే...మధ్యలో వాటిని వదిలేయడం వల్ల...అవన్నీ రోడ్లపై వచ్చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించామన్నారు. అదే విధంగా కోతుల వల్ల ఇబ్బంది వస్తోందన్నారు...వాటిని పట్టే వాళ్లు కూడా ఉన్నారని...వారితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మేజర్‌గా మనకి డాగ్స్, క్యాటీల్స్ సమస్య ఉందన్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించి, పూర్తిస్థాయిలో ఆన్లైన్ విధానాన్ని మాత్రమే పాటించాలని ఆదేశించారు. చెత్త తరలింపు ప్రక్రియ, డ్రైను కాలువల పూడికతీత పనులు, వీధి లైట్లు వెలిగేలా చర్యలు, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం వంటి పనులను క్రమంతప్పకుండా నిర్వహించాలని సూచించారు. వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు వివిధ అభివృద్ధి చెందిన దేశాల్లో వినియోగిస్తున్న ఆధునిక యంత్రాలను నగరంలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రధానంగా శాలీడ్ వేస్ట్ పై చైనా, జపాన్, సింగపూరు ఇలా అనేక దేశాల్లో స్టడీ చేశానన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వేస్ట్ ఎనర్జి ప్లాంట్స్ ని ఏర్పాటు చేస్తారని....ఆ వేస్ట్ అంతా తీసుకెళ్లి దాంట్లో వేస్తే... అందులో నుంచి విద్యుత్ వస్తుందన్నారు. 2014 నుంచి 2019లో ప్రతీ జిల్లాలో ఒకటి పెడుతామని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. వాటికి టెండర్లు కూడా పిలించామని గుర్తు చేశారు. అభివృద్ధి చెందిన విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్ లు అవలంబిస్తున్న విధానాలను నెల్లూరు నగరంలో అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని, నగరాభివృద్ధికి కావాల్సిన నూతన సౌకర్యాలను కల్పించేందుకు వివరాలను సేకరించాలని అధికారులకు మంత్రి సూచించారు. 2019కి ముందు... ఎల్‌ఆర్ ఎస్, వీఆర్ ఎస్ లు ఇచ్చామని, అయితే 319 ఎల్‌ఆర్ ఎస్ పెండింగ్‌లో ఉన్నాయని, 137 వీఎస్‌ఆర్ లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిపై కూడా అధికారులతో చర్చించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్త కొత్త లేఅవుట్ వేశారని...ఖచ్చితంగా లేఅవుట్ లలో ఓపెన్ ప్లేస్ వదలాలని తెలిపారు. మార్ట్ గేజ్ రిలీజ్, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎవరైతే ఉన్నారో వారందరూ వచ్చి వీటిని పూర్తి చేసుకోవాలని కోరారు. లేదంటే వచ్చే వారంలో తాను వస్తానని...మార్ట్ గేజ్ రిలీజ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటన్నింటిని పరిష్కరిస్తామని చెప్పారు. అయితే దీని కోసం సచివాలయాల్లో 137 మంది నెల్లూరులో ఉన్నారన్నారు. ఈ రోజు వారందరిని కూడా పిలవడం జరిగిందన్నారు. సచివాలయంలో శానిటేషన్ మేయింటింగ్ చేసే వాళ్లని పిలిచామని, అలాగే టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 137 మందిని కూడా పిలవడం జరిగిందన్నారు. వారందరికి ఒక క్లారీటీ ఇచ్చానని చెప్పారు. ఈ రోజు నుంచి రాష్ట్రంలో అన్నీ మున్సిపాలిటీలలో కట్టడాల్లో డివేషన్ ఉంటే...పగులగొట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో... పది రాష్ట్రాలకి తమ టౌన్ ప్లానింగ్ వారిని పంపించడం జరిగిందన్నారు. వాళ్ల బిల్డింగ్ అప్రూవల్స్ ఎలా ఉన్నాయ్...? రూల్స్ ఎలా ఉన్నాయ్...? లేఅవుట్ రూల్స్ ఎలా ఉన్నాయ్ అని స్టడీ చేయమని చెప్పడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోపల వారు తనకు ఆ నివేదికలను అందచేస్తారన్నారు. ప్రజలకి సులువైన సేవలు అందించేందుకు భారతదేశంలోనే... ఆంధ్ర రాష్ట్రంలో ఆన్‌లైన్ సిస్టమ్ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఆ తరువాతే అనేక రాష్ట్రాలు చేశాయన్నారు. ఇంకా సేవల్ని ఇంకా సులభతరం చేసేందుకు కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టిపిఆర్వో ప్రసాద్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి

**ఆరాధనతో ఐశ్వర్యం, ఐదోతనం**
**ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు**



**(షణ్ముఖ వెలుగు, ఆగస్టు 16)**
శ్రావణ మాసంలో శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆరాధన ఐశ్వర్యాన్ని, ఐదో తనాన్ని అందిస్తాయని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు



పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థానంలోని ధర్మనిధి వేదికపై దేవీవైభవం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. శ్రావణమాసం సోమవారాలలో శివ పూజ, మంగళవారాలలో మంగళ గౌరీ పూజ సర్వోత్కృష్టమైనవన్నారు. ఆదిపరాశక్తి అనుగ్రహంతో సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. శ్రీశైలంలోని భ్రమరాంబికా దేవి ఆరాధన వాక్కుని, ఐశ్వర్యాన్ని, శక్తిని ఇస్తుందని అన్నారు. శ్రీశైలం శిఖర దర్శనం మోక్షదాయకమని పేర్కొన్నారు. శ్రీశైలం భ్రమరాంబికను వరలక్ష్మీగా అలంకరించి వ్రతాన్ని నిర్వహిస్తే కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం అవుతుందన్నారు. శ్రీశైల దేవస్థానం తరపున స్వామి వారి శేష వస్త్రంతో ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులను సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## నాటుసారా తరలింపుపై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 16)
గిద్దలూరు మండలం దిగువమెట్ట కు చెందిన చల్లా హరికృష్ణ (34) నాటుసారా తరలిస్తుండగా గిద్దలూరు పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. హరికృష్ణను పోలీసులు విచారించగా అటవీశాఖలో సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తున్న షేక్ జమాల్ పాత్ర ఉన్నట్లు తెలపడంతో పోలీసులు చల్లా హరికృష్ణ, షేక్ జమాల్ ఇద్దరి పై పలు సెక్షన్లలో కేసు నమోదు చేశారు. షేక్ జమాల్ రాచర్ల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు అర్బన్ సిఐ కె సురేష్ తెలిపారు..



షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


## మార్కాపురం డీఎస్పీని కలిసిన ఎరిక్షన్ బాబు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 16)

మార్కాపురం డీఎస్పీ బాల సుందర రావును యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం కలిశారు. డీఎస్పీగా మార్కాపురం సబ్ డివిజన్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళుతున్న ఆయనను ఎరిక్షన్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ పనిచేసిన కాలంలో రాజకీయ పార్టీలకు అతీతంగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని ఎరిక్షన్ బాబు కొనియాడారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 16)

మార్కాపురం మండలం దరిమడుగు ఎస్సీ కాలనీలో కొంగోటి సాల్మన్ (60) అనే వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఇంట్లో నుంచి బయటకు వస్తున్న సమయంలో విద్యుత్ పోల్ నుంచి ఇంట్లోకి సరఫరా అయ్యే విద్యుత్ తీగ ప్రమాదవశాత్తూ సాల్మన్ బుజానికి తగిలింది. దీంతో సాల్మన్ గట్టిగా కేకలు వేశాడు. క్షణాల్లో ఇంటి ఎదురుగా ఉండే కాలవలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## అంకాల పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 16)

శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో సోమిశెట్టి శ్రీనివాసులు, రమాదేవి దంపతులచే అమ్మవారి పూజ కార్యక్రమం కలదు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, తాంబూలం, గాజులు, పంపిణీ చేశారు.

## అన్న క్యాంటీన్‌ను పున ప్రారంభించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 16)

రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లు పున ప్రారంభించడం పేదలకు గొప్ప వరమని, అలాంటి నిర్ణయం తీసుకున్న ఎన్డీఏ కూటమికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఎమ్మార్పీఎస్ తరపున రావినూతల ఏసుబాబు శుక్రవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాలకు నిరంతరం ఐదు రూపాయలకు భోజనం పెట్టడం మంచి ఆలోచన విధానమని, ఎన్డీఏ కూటమికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతోమంది పట్టణానికి వెళ్ళిన వెను వెంటనే అందరికీ ఉపయోగకరమైన అన్న క్యాంటీన్ ఐదు రూపాయల భోజనం పెట్టడం చాలా ఉపయోగకరమైందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

# ఫ్రీ హోల్డ్ భూములపై సమగ్ర విచారణ

### దస్త్రాల పరిశీలనకు 13 ప్రత్యేక బృందాల ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 16)

కనిగిరి మండలంలో ఫ్రీ హోల్డ్ అర్హత సాధించిన భూములపై సమగ్ర విచారణ జరుపుతున్నామని జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం కనిగిరి మండలంలోని నందన మారెళ్ళ, మాచవరం వద్ద అసైన్మెంట్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కనిగిరిలో భూముల సవరణ చట్టాన్ని చూపుతూ ఫ్రీ హోల్డ్ కు అర్హత లేని భూములకు కూడా జాబితాలో చోటు కల్పించడంపై విచారణ చేస్తున్నామన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో కనిగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్టు తీసుకొని దస్త్రాలు పరిశీలన చేపట్టనున్నారని తెలిపారు. కనిగిరి మండలంలోని 40 రెవెన్యూ గ్రామాలను 13 బృందాలుగా ఏర్పాటు చేసి మండలంలోని ఫ్రీ హోల్ కు సంబంధించిన భూముల దస్త్రాలను పరిశీలించనున్నారని తెలిపారు. ఒక్కొక్క బృందంలో డిప్యూటీ తాహసిల్దార్, ఆర్ఐ, విఆర్ఓ ,సర్వేయర్ తో క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి 22 ఏ, బి, సి, డి, అసైన్డ్ ల్యాండ్ ఫ్రీ హోల్డ్ భూములు చుక్కల భూములను పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్, జిల్లా రిజిస్టర్ టి ఉపేంద్రరావు, కనిగిరి డివిజన్ పరిధిలోని 13 మండలాల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# పేదల ఆకలి తీర్చడం ఎంతో మంచి కార్యక్రమం

### సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఆగస్టు 16)

పేదల ఆకలి తీర్చడం ఎంతో మంచి కార్యక్రమమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం చీమకుర్తిలోని అన్నక్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వయంగా వడ్డించి వారితో కలిసి భోంచేశారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేయడం సంక్షేమ కార్యక్రమాలలో ఎంతో అద్భుతమైనదని అన్నారు. నాణ్యమైన ఆహారాన్ని కేవలం ఐదు రూపాయలకి ఇచ్చి ఒకపూట ఆకలి తీర్చడం సంతోషకరమైన విషయమన్నారు. దినసరి కూలీలు ఎక్కువగా ఉంటున్న చీమకుర్తిలో ఈ క్యాంటీన్ పునఃప్రారంభించడం వలన వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ మంచి కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. పుట్టిన రోజు, ఇతర వేడుకల సందర్భంలో అన్నక్యాంటీన్లకు విరాళాలు ఇవ్వడం ద్వారా పది మంది పేదలకు ఆకలి తీర్చిన వారవుతారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈశ్వరరాజు, డిప్యూటీ తహశీల్దార్ సాయి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# అన్న క్యాంటీన్‌లు ప్రారంభించడం శుభపరిణామం

### ఒంగోలులో నాలుగు అన్నా క్యాంటీన్‌లు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 16)

ఎన్డీయే కూటమి తరపున ఒంగోలులో నాలుగు అన్నా క్యాంటీన్‌లు ప్రారంభించటం జరిగింది. తొలుత కర్నూలు రోడ్డు పవర్ ఆఫీస్. కూరగాయల మార్కెట్. క్రొత్త పట్నం బస్టాండ్. పాత రిమ్స్ హాస్పిటల్ వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఏన్ విజయకుమార్, జిల్లా కలెక్టర్,ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. వారితో పాటు అన్నా క్యాంటీన్‌ల పునః ప్రారంభోత్సవంలో బిజెపి తరపున పాల్గొన్న బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఎన్డీయే కూటమి తరపున ఒంగోలులో పేదప్రజల ఆకలి మంటలు తీర్చాలని తిరిగి అన్నా క్యాంటీన్ లు పునః ప్రారంభించటం శుభపరిణామమన్నారు. అన్ని దానాలకంటే అన్న దానం గొప్పదని అన్న దానము చేయటానికి దాతలు పెద్ద ఎత్తున సహాయ, సహకారాలు అందిస్తామని ముందుకు రావటము శుభ పరిణామమన్నారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన కక్ష సాధింపులు, అరాచక. అవినీతి, కూల్చివేతల ప్రభుత్వమని, కనీస ఇంగిత జ్ఞానం ఉన్న ఏ నాయకుడైనా ఏ రాజకీయ పార్టీ అయినా పేదల ఆకలి దప్పులు తీర్చే అన్నా క్యాంటీన్‌లు మూసివేయడం అంటే ప్రజల నోటి కాడ కూడు తీసినట్లేనని, ప్రజల కోసం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కూల్చి వేయటం అవివేకమన్నారు. అమరావతిని పాడు పెట్టటం జగన్ మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలలో భాగమేనని విమర్చించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మీద భారతీయ జనతా పార్టీకి పూర్తిగా నమ్మకము ఉన్నదని, ఇచ్చిన మాట మీద నిలబడే నైజ ము ఆయనదన్నారు. పట్టుదల, అంకిత భావం కలిగిన నాయకుడు అని. వచ్చే ఐదేళ్లు జనార్ధన రావు ఆధ్వర్యంలో ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గము అభివృద్ధి పదము లో ముందుకు వెళ్ళటం ఖాయమన్నారు. ఆయన చేసే అభివృద్ధి పనులకు బిజెపి పూర్తిగా మద్దతు తెలుపుతుందని యోగయ్య యాదవ్ తెలిపారు. కార్యక్రమములో రాయపాటి అజయ్, బొద్దులూరి ఆంజనేయులు, సీతారామయ్య, తిరుమల, దేగా సురేష్, కె రవి, కె సుధాకర్ యాదవ్, కె.కోటేశ్వరరావు. తిరుమలశెట్టి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు

### సారంగం లక్ష్మి

### బలిజ మహిళ సంఘం ఆధ్వర్యంలో రూ.5000లు ప్రోత్సాహ బహుమతి




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, ఆగస్టు 16)

గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేటలో నివాసం ఉంటున్న రాపూరు మాధురి అనే బిటెక్ విద్యార్థినికి శుక్రవారం బలిజ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐదువేల రూపాయల ప్రోత్సాహ బహుమతిని అందచేశారు. ఈ కార్యక్రమానికి దాతగా కీర్తిశేషులు పైడా నాగేంద్ర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు పైడా సిద్దీష్ కుమార్, లక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ గౌరవ అధ్యక్షురాలు సారంగం లక్ష్మి మాట్లాడుతూ బలిజ కులస్తుల్లో 75 శాతం మంది పేద, దిగువ మధ్యతరగతికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలలో మట్టిలో మాణిక్యాలైన ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని వారికి బలిజ మహిళా సంక్షేమ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఇస్కా సువర్ణలక్ష్మి, పసుపులేటి ఉమాదేవి, నీలి ఉష, బళ్లారి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 16)

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని చిల్లకూరు శేషమ్మ మున్సిపల్ హై స్కూల్ నందు ఆదివారం చెన్నైకి చెందిన కె.వి. టి హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తారన్నారు. గూడూరు నియోజక వర్గంలోని ప్రజలు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, ఆగస్టు 16)

సూళ్లూరుపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ పక్కన వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజలు బీరక రాంబాబు ఆధ్వర్యంలో అనంత కుమార్ దీక్షితులు ద్వారా అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులయ్యారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూలు పండ్లు ప్రసాదాలు సమర్పించారు. పూజా కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళకు అమ్మవారి ప్రసాదం, నైవేద్యం, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమం బీకర రాంబాబు మేనేజింగ్ ట్రస్టీ, పిచ్చుక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com